**ఎఫ్.నం. 14011/4/2014–హెచ్ఆర్డీ**
**భారత ప్రభుత్వము**
**ఎలెక్ట్రానిక్స్ మరియు సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ (ఎంఈఐటీవై)**

**అంశము: ప్రధాన మంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షరత అభయాన్ (పీఎంజీడిఐఎస్‌హెచ్ఏ)**

**1.0 పథకము పేరు:** ప్రధాన మంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షరత అభయాన్ (పీఎంజీడిఐఎస్‌హెచ్ఏ)

**2.0 డిజిటల్ అక్షరాస్యత నిర్వచనము:** " డిజిటల్ అక్షరాస్యత అంటే జీవన పరిస్థితులలో అర్థవంతమైన చర్యల కొరకు డిజిటల్ సాంకేతికతలను అర్థంచేసుకొనుటకు మరియు ఉపయోగించుటకు వ్యక్తుల మరియు సమాజముల సామర్థ్యము"

**3.0 ఉద్దేశాలు:**

అర్హత కలిగిన ప్రతి కుటుంబము నుండి ఒక సభ్యుడిని కవర్‌చేయడము ద్వారా సుమారు 40% గ్రామీణ కుటుంబాలను చేరుకుంటూ గ్రామీణ ప్రాంతాలు, రాష్ట్రాలు/యూటీలలో ఉన్న **ఆరు కోట్ల**మంది జనాభాకు డిజిటల్ అక్షరాస్యతను అందించుట ఈ కార్యక్రమము యొక్క ప్రధాన ఉద్దేశము.

గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పౌరులకు కంప్యూటర్ లేదా డిజిటల్ యాక్సెస్ కలిగిన పరికరాలను (టాబ్లెట్స్, స్మార్ట్ ఫోన్లు మొదలైనవి) ఉపయోగించుట, ఈ–మెయిల్స్ పంపించడము మరియు అందుకోవడము, ఇంటర్నెట్ బ్రౌజ్ చేయడము, ప్రభుత్వ పథకాలను యాక్సెస్ చేయడము, సమాచారము కొరకు వెతకడము, డిజిటల్ చెల్లింపులను చేపట్టడము మొదలైన వాటికి శిక్షణ ఇవ్వడము మరియు తద్వారా దేశ నిర్మాణ ప్రక్రియలో క్రియాశీలకంగా పాల్గొనుటకు వారు సమాచార సాంకేతికతను మరియు సంబంధిత అప్లికేషన్లను, ముఖ్యంగా డిజిటల్ చెల్లింపులను ఉపయోగించుకునేలా చేయడము ఈ పథకము లక్ష్యంగా కలిగి ఉంది. ఈ విధంగా ఈ పథకము షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ)/షెడ్యూల్డ్ తెగలను (ఎస్టీ), దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారు (బీపీఎస్), మహిళలు, వికలాంగులు మరియు మైనారిటీల వంటి సమాజములోని అట్టడుగు వర్గాలతో సహా గ్రామీణ జనాభాను టార్గెట్ చేసుకొని డిజిటల్ విభజనను పూరించుటను లక్ష్యంగా చేసుకొంది.

**4.0 అమలు సంస్థ:**

ఈ పథకము కంపెనీస్ యాక్ట్ 1956 ప్రకారము ఇన్కార్పోరేట్ చేయబడిన ఒక స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) అయిన సీఎస్సీ ఈ–గవర్నెన్స్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ వారిచే అమలుచేయబడుతుంది, (ఇకపై ఈ సంస్థ 'సీఎస్సీ–ఎస్పీవీ) అని ప్రస్తావించబడుతుంది. ఈ పథకము ఎలెక్ట్రానిక్స్ ఉ సమాచార సాంకేతికత మంత్రిత్వ శాఖ యొక్క సంపూర్ణ పర్యవేక్షణలో, అన్ని రాష్ట్ర ప్రభుత్వాల మరియు యూటి పరిపాలనల క్రియాశీలక సహకారముతో నిర్వహించబడుతుంది.

**5.0 కాలవ్యవధి:**

ఈ పథకము యొక్క కాలవ్యవధి 2019 మార్చ్ 31 వరకు ఉంటుంది.

**6.0 టార్గెట్ లబ్దిదారులు:**

- **అర్హత కలిగిన కుటుంబాలు:** ఒక కుటుంబ పెద్ద, జీవితభాగస్వామి, పిల్లలు మరియు తల్లిదండ్రులు కలిగిన ఒక యూనిట్ ఒక కుటుంబముగా పరిగణించబడుతుంది. ఇలాంటి కుటుంబాలలో ఏ ఒక్కరు కూడా డిజిటల్ అక్షరాస్యత కలిగి ఉండకపోతే, అలాంటి కుటుంబము ఈ పథకము క్రింద అర్హత కలిగినట్లు

పరిగణించబడుతుంది.

- **ప్రవేశ ప్రామాణికము**
  i) లబ్ధిదారులు డిజిటల్ గా నిరక్షరాస్యులు అయి ఉండాలి
  ii) అర్హత కలిగిన కుటుంబము నుంఇ ఒక్క వ్యక్తి శిక్షణకు పరిగణించబడతారు.
  iii) వయసు వర్గము : 14-60 సంవత్సరాలు
- వీరికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది
  - స్మార్ట్ ఫోన్ ఉపయోగించని వారు, అంత్యోదయ కుటుంబాలు, కాలేజ్ డ్రాప్ అవుట్స్, వయోజన విద్య మిషన్ లో పాల్గొనేవారు
  - 9 నుండి 12 వ తరగతి వరకు డిజిటల్ గా నిరక్షరాస్యులు అయిన పాఠశాల విద్యార్థులు, అయితే వారి పాఠశాలలో కంప్యూటర్/ఐసీటీ శిక్షణ సదుపాయము అందుబాటులో ఉండకూడదు.
- ఎస్సీ, ఎస్టీ, బీపీఎల్, మహిళలు, వికలాంగులు మరియు మైనారిటీలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.
- లబ్ధిదారుల గుర్తింపు డీఈజీఎస్, గ్రామ పంచాయితీలు మరియు బ్లాక్ డెవలప్మెంట్ అధికారుల క్రియాశీలక తోడ్పాటుతో సీఎస్సీ-ఎస్పీవీ చే నిర్వహించబడుతుంది. ఇలాంటి లబ్ధిదారుల జాబితా పథకము యొక్క పోర్టల్ పై అందుబాటులో ఉంచబడుతుంది.

## 7.0 నేపథ్యము:

భారతదేశాన్ని డిజిటల్ సాధికారత కలిగిన సమాజముగా మరియు వైజ్ఞానిక ఆర్థికవ్యవస్థగా మార్చే ఒక ప్రతిష్టాత్మక స్వప్నదర్శనముతో ప్రభుత్వము ఈ డిజిటల్ ఇండియా ప్రోగ్రామ్ ను ప్రవేశపెట్టింది. ఈ కార్యక్రమము ప్రజా భాగస్వామ్యాన్ని బలోపేతం చేయుటకు నిర్ణయము తీసుకొనుటలో పౌరులకు భాగస్వాములను చేస్తూ వివిధ ఈ-పరిపాలనా కార్యక్రమాలకు అనుసంధానం చేయుట, మరియు తద్వారా పరిపాలనా బాధ్యతను పెంచుట లక్ష్యము కలిగి ఉంది. ప్రాంతము మరియు సామాజిక నేపథ్యముతో సంబంధము లేకుండా ప్రతి పౌరుడికి డిజిటల్ సేవలు/సాంకేతికతలను యక్సెస్ చేయుటకు మరియు ఉపయోగించుటకు అవకాశాలు మరియు సామర్థ్యాలను అందించినప్పుడే డిజిటల్ ఇండియా ప్రోగ్రామ్ యొక్క సంపూర్ణ పొటెన్షియల్ సాధించబడగలదు. ఈ కార్యక్రమాల విజయము కొరకు గ్రామీణ ప్రాంతాలతో సహా దేశవ్యాప్తంగా యూనివర్సల్ డిజిటల్ అక్షరాస్యత ఒక ఆవశ్యక అంశము.

పౌరులకు డిజిటల్ అక్షరాస్యత అందించుటకు ప్రభుత్వము రెండు పథకాలను ఆమోదించింది, అవి నేషనల్ డిజిటల్ లిటరసీ మిషన్ (ఎన్డీఎల్ఎం) మరియు డిజిటల్ సాక్షరత అభియాన్ (డిఐఎస్హెచ్ఏ). వీటిని ఒక స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) అయిన సీఎస్సీ ఈ-గవర్నెన్స్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ (కంపెనీస్ యాక్ట్ ౧౯౫౬ ప్రకారము ఇన్కార్పొరేట్ చేయబడిన ఒక పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ) వారిచే అమలుచేస్తోంది. ఈ రెండు పథకాల క్రింద 52.5 లక్షలమంది ధృవీకరించబడిన లబ్ధిదారులకు డిజిటల్ అక్షరాస్యత అందించే లక్ష్యాన్ని ప్రతిపాదించబడిన 2018 డిసెంబర్ కాలవ్యవధి కంటే ముందుగానే డిసెంబర్ 2016 లో సాధించబడింది.

యూనియన్ బడ్జెట్ 2016-17 ను ప్రతిపాదించే సమయములో గౌరవనీయులైన ఆర్థిక మంత్రిగారు ఇతరవిషయాల గురించి ప్రస్తావిస్తూ ఈ విధంగా ప్రకటించారు:

***"మన జనాభా ఉపయోగము నుండి మరింత ఎక్కువ ప్రయోజనాన్ని మనము పొందాలి. మనము గ్రామీణ భారతదేశములో డిజిటల్ అక్షరాస్యత గురించి ప్రచారం చేయాలి. 16.8 కోట్ల గ్రామీణ కుటుంబాలలో, సుమారుగా 12 కోట్ల కుటుంబాలలో కంప్యూటర్లు లేవు మరియు డిజిటల్గా అక్షరాస్యత కలిగిన వ్యక్తులు లేరు. డిజిటల్ అక్షరాస్యతను ప్రోత్సహించుటకు మేము ఇదివరకే రెండు పథకాలను ఆమోదించాము: నేషనల్ డిజిటల్ లిటరసీ మిషన్ మరియు డిజిటల్ సాక్షరతా అభియాన్. రాబోయే మూడు సంవత్సరాలలో గ్రామీణ భారతదేశములో సుమారు 6 కోట్ల కుటుంబాలను అదనంగా కవర్ చేయుటకు కొరకు మేము ప్రస్తుతము ఒక కొత్త డిజిటల్ లిటరసీ మిషన్ పథకన్ని ప్రవేశపెట్టాలని ప్రణాళిక చేస్తున్నాము. ఈ పథకము యొక్క వివరాలు***

*విడిగా ప్రకటించబడతాయి."*

ప్రస్తుత పథకము గౌరవనీయులైన ఆర్థిక మంత్రిగారు చేసిన పైన పేర్కొనబడిన బడ్జెట్ ప్రకటనకు ఒక అనుసరణగా రూపొందించబడింది.

"డిజిటల్ ఇండియా ఇనీషియేటివ్" లో ప్రకారంగా ఊహించబడిన సాధికార సమాజాన్ని నిర్మించాలనే ప్రభుత్వ స్వప్నములో డిజిటల్ అక్షరాస్యత ఒక కీలక అంశము. డిజిటల్ అక్షరాస్యతలో ఉన్న స్పిన్ఆఫ్ ప్రభావాలు, ముఖ్యంగా గ్రామీణ భారతదేశానికి సంబంధించి, అనేక సామాజిక-ఆర్థిక సమస్యలను పరిష్కరిస్తాయి. "డిజిటల్ అక్షరాస్యత" గ్రామీణ జనాభా యొక్క దైనందిన జీవితాలలో, ముఖ్యంగా ఆరోగ్యసంరక్షణ, జీవనోపాధి మరియు విద్యా రంగాలలో, ఇసీటీ యొక్క ప్రయోజనాలను అందిస్తుంది.

అంతేకాకుండా, ప్రభుత్వము యొక్క ఆలోచన మొబైల్ ఫోన్ల ద్వారా నగదురహిత లావాదేవీలను ప్రోత్సహించుటపై ఉండటము వలన, ఈ కోర్సు యొక్క విషయము ఎలెక్ట్రానిక్ పేమెంట్ సిస్టమ్ కొరకు డిజిటల్ ఆర్థిక సాధనాల వినియోగముపై ప్రాధాన్యత కలిగి ఉంటుంది.

## 8.0 పథకము యొక్క కవరేజ్

ఈ పథకము దేశములోని గ్రామీణ ప్రాంతాలకు మాత్రమే వర్తిస్తుంది. దేశములో ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలుచేయుటకు, గ్రామీణ కుటుంబాల సగటు సంఖ్య ఆధారంగా రాష్ట్రాలు/యూటీలకు సూచనాత్మక ప్రో రాటా ఆధారిత లక్ష్యాలు **అనుబంధం**-1 లో ఇవ్వబడిన వివరాల ప్రకారము ఉంటాయి. ఒక రాష్ట్రము/యూటీ కొరకు పేర్కొనబడిన లక్ష్యాలు సూచనాత్మకమైనవి మాత్రమే మరియు వాటి పనితీరు ఆధారంగా రాష్ట్రాలు/యూటీల కొరకు అధిక లక్ష్యాల కొరకు ఫ్లెక్సిబిలిటి కూడా ఉంటుంది. పట్టణ సముదాయములలో భాగాలైన పంచాయితీలు పథకము నుండి మినహాయించబడతాయి. ఇలాంటి పంచాయితీలు పరిశ్రమలు/సంస్థల య్ ఒక్క సీఎస్ఆర్ కార్యకలాపాలలో కవర్ చేయబడతాయి.

దేశవ్యాప్తంగా సమానమైన భౌగోళిక కవరేజ్ ను నిర్ధారించుటకు, ఒక గ్రామ పంచాయితీకి ప్రాముఖ్యాని ఇచ్చే ధోరణి అవలంబించబడుతుంది, ఇందులో ప్రతి 2.50 లక్షల గ్రామ పంచాయితీలకు లక్ష్యాలు కేటాయించబడతాయి మరియు పర్యవేక్షించబడతాయి. సగటున ప్రతి గ్రామ పంచాయితీలో 200-300 మంది లబ్దిదారులు ఉండేలాగా లక్ష్యము ప్రతిపాదించబడింది. గ్రామ పంచాయితీలకు జిల్లా పరిమాణము, జనాభా, స్థానిక ఆవశ్యకతలు మొదలైన అంశాలను దృష్టిలో ఉంచుకొని అసలు లక్ష్యము జిల్లా ఈ-గవర్నెన్స్ సొసైటీ (డీఈజీఎస్) వారిచే నిర్ణయించబడుతుంది. ఈ సొసైటీకి జిల్లా మాజిస్ట్రేట్ చెయిర్‌పర్సన్ గా ఉంటారు. ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన క్రింద కవర్ అయ్యే గ్రామాలకు సంపూర్ణ డిజిటల్ అక్షరాస్యత అందించేందుకు ప్రయత్నాలు చేయబడుతున్నాయి.

## 9.0 విస్తృత అమలు కొరకు ప్రాథమికవ్యవస్థ

ఎంఈఐటీపై కేంద్రస్థాయిలో పథకము కొరకు తగిన పాలసీ సహకారాన్ని అందిస్తుంది మరియు దాని పురోగతిని పర్యవేక్షిస్తుంది. సీఎస్‌సీ-ఎస్‌పీపై తమ తమ రాష్ట్రము/యూటిలలో పథకము యొక్క అమలు కొరకు రాష్ట్ర ప్రభుత్వము/యూటీ పరిపాలనల క్రియాశీలక తోడ్పాటుతో పనిచేస్తుంది. జిల్లా ఈ-గవర్నెన్స్ సొసైటీ (డీఈజీఎస్) జిల్లా మేజిస్ట్రేట్/జిల్లా కలెక్టర్ యొక్క ఆధ్వర్యములో పీఎంజీడీఐఎస్‌హెచ్‌ఏ యొక్క చివరిమైల్ అమలు మరియు పర్యవేక్షణకై కీలక పాత్ర పోషిస్తారు. గ్రౌండ్ లెవెల్ వద్ద పథకము యొక్క అమలు శిక్షణా భాగస్వాములు/కేంద్రాల భాగస్వామ్యముతో నిర్వహించబడుతుంది, వీటిలో సీఎస్‌సీ-ఎస్‌పీలతో జతపడిన సీఎస్‌సీలు కూడా ఉంటాయి. అమలు ప్రాథమికవ్యవస్థ యొక్క ముఖ్య విశేషతలు రాబోయే విభాగాలలో ప్రస్తావించబడ్డాయి.

**9.1** ఎన్‌డీఎల్ఎం/డీఐఎస్‌హెచ్‌ఏ పథకాలలో చేసిన విధంగానే ఈ పథకము కూడా అనుబంధసంస్థలైన శిక్షణా భాగస్వాములు/శిక్షణా కేంద్రాలను ఉపయోగించి అమలు చేయబడుతుంది. దేశవ్యాప్తంగా శిక్షణా భాగస్వాములను

సుమారుగా 2500 వరకు మరియు శిక్షణా కేంద్రాలను (సీఎస్‌సీలతో సహా) సుమారుగా 2.5 లక్షలకు పెంచుటకు ప్రయత్నాలు చేయబడతాయి. తదనుగుణంగా, డిజిటల్ అక్షరాస్యత యొక్క భౌతిక అందుబాటు ఆమోదించబడిన నియమాల ప్రకారము సీఎస్‌సీ-ఎస్‌పీవీలకు అనుబంధంగా ఉన్న వివిధ శిక్షణా భాగస్వాములు/కేంద్రాల ద్వారా చేయబడుతుంది. వీటిల్లో సీఎస్‌సీలు, ఎన్ఐఈఎల్ఐటీ కేంద్రాలు/గుర్తింపు పొందిన కేంద్రాలు, ఎంహెచ్ఆర్‌డీ క్రింద ఐసీంటీస్కూల్స్ పథకాన్ని అమలుచేస్తున్న వయోజన విద్యా కేంద్రాలు/పాఠశాలలు, ఇగ్నూ కేంద్రాలు, ఐటీ లిటరసీలో నిమగ్నము అయిన ఎన్‌జీఓలు, గ్రామీణ స్వయం-ఉపాధి శిక్షణా సంస్థలు, సీఎస్ఆర్ నిబంధనలతో పారిశ్రామిక భాగస్వాములు, సంస్థలు, మొదలైనవి ఉంటాయి.

**9.2** శిక్షణా భాగస్వాములు/శిక్షణా కేంద్రాలు ఒక నిర్దిష్ట కార్యాచరణ పరిధి మరియు లక్ష్యాన్ని కేటాయించబడతాయి, ఇవి సాధారణంగా ఒకే రాష్ట్రములో ఉండవచ్చు. శిక్షణా భాగస్వాములు/శిక్షణా కేంద్రాలు సీఎస్‌సీ-ఎస్‌పీవీ నిర్దేశించిన గుర్తింపు నిబంధనల ప్రకారము శిక్షణ నిర్వహించేందుకు ప్రాథమిక సదుపాయాలు కలిగి ఉండాలి.

## 9.3 శిక్షణా భాగస్వామి:

డిజిటల్ అక్షరాస్యతా శిక్షణను అందించాలని ఆకాంక్షించే ఎన్‌జీఓలు/సంస్థలు/కార్పొరేట్ల వంటి అనుబంధ సంస్థలను ఈ పథకము సీఎస్‌సీ-ఎస్‌పీవీతో శిక్షణా భాగస్వాములుగా పరిగణిస్తుంది, అయితే నిర్దేశించబడిన నిబంధనలు పూర్తిచేయవలసి ఉంటుండీ. సూచనాత్మక నిబంధనలు ఈ విధంగా ఉంటాయి:

- ఒక శిక్షణా భాగస్వామి భారతదేశములో రిజిస్టర్ చేయబడిన ఒక సంస్థ అయి ఉండాలి, విద్య/ఐటీ అక్షరాస్యత విభాగములో మూడు సంవత్సరాలకు పైగా వ్యాపారము నిర్వహిస్తూ ఉండాలి మరియు శాశ్వత ఆదాయంపన్ను ఖాతా నంబరు (పాన్) మరియు కనీసము గత మూడు సంవత్సరాలకు ఆడిట్ చేయబడిన అకౌంట్స్ స్టేట్మెంట్స్ కలిగి ఉండాలి.
- ఇన్స్టిట్యూషన్/సంస్థ భారతదేశములోని ఏదైనా యాక్ట్ ఆఫ్ లా క్రింద రిజిస్టర్ అయి ఉండాలి, ఉదా-కంపెనీ అయితే అది రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ లో రిజిస్టర్ అయి ఉండాలి, సొసైటీ అయితే అది రిజిస్ట్రార్ ఆఫ్ సొసైటీస్ తో రిజిస్టర్ అయి ఉండాలి మరియు అలా...
- భాగస్వామి స్పష్టంగా నిర్దేశించబడిన ఉద్దేశాలు, బాగా-డాక్యుమెంట్ చేయబడిన ప్రక్రియలు మరియు విద్య/ఐటీ అక్షరాస్యత శిక్షణ యొక్క సంపూర్ణ శ్రేణిని కవర్ చేసే పద్ధతులు కలిగి ఉండాలి.

### 9.3.1 శిక్షణా భాగస్వామి పాత్ర

- ఒక శిక్షణా భాగస్వామి అభ్యర్థులకు డిజిటల్ అక్షరాస్యత శిక్షణను అందించే గుర్తింపు పొందిన జిల్లాలు/బ్లాక్‌లు/గ్రామ పంచాయితీలలో శిక్షణా కేంద్రాలను సొంతంగా లేదా ఏర్పాటు చేయుటకు బాధ్యత కలిగి ఉంటుంది.
- ఒక శిక్షణా కేంద్రాలు పథకము యొక్క ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటాయని నిర్ధారించుట శిక్షణా భాగస్వామి బాధ్యత
- శిక్షణా భాగస్వామి తన పరిధిలో ఉన్న అన్ని కేంద్రాల పనితీరును పర్యవేక్షించుటకు జవాబుదారి అయి ఉంటుంది.
- ఒక శిక్షణా భాగస్వామి తన కేంద్రాలకు సంబంధించి పైన పేర్కొనబడిన పనిని ఖచ్చితంగా మరియు సమయానుసారంగా రిపోర్ట్ చేయుటకు బాధ్యత కలిగి ఉంది.
- శిక్షణా భాగస్వాముల కొరకు సమగ్ర నిబంధనలు సీఎస్‌సీ-ఎస్‌పీవీచే ప్రచురించబడిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపీ) ప్రకారము ఉంటాయి.

## 9.4 శిక్షణా కేంద్రాలు

అన్ని శిక్షణా భాగస్వాములు ఎంపిక చేయబడిన గ్రామ పంచాయితీలలో శిక్షణా కేంద్రాలను తగిన మానవవనరులతో మరియు అవసరమైన మౌలికసదుపాయాలతో ఏర్పాటు చేస్తారు. అవి ఈ క్రింది ప్రామాణికాలను సంతృప్తి పరచవలసి ఉంటుంది:

- ఒక శిక్షణా కేంద్రము భారతదేశములో రిజిస్టర్ చేయబడిన ఒక సంస్థలో భాగము అయి ఉండాలి మరియు విద్య/ఐటీ అక్షరాస్యత విభాగములో నిరూపిత శిక్షణా మరియు సౌకర్యాల ప్రామాణికాలను కలిగి ఉండాలి.
- శిక్షణా భాగస్వామిచే డాక్యుమెంటేషన్ అంతా పూర్తి అయిన తరువాత, సీఎస్‌సీ-ఎస్‌పీవీ వారిచే ఏర్పాటుచేయబడిన ఒక స్క్రీనింగ్ కమిటి ఆ శిక్షణా కేంద్రాన్ని సందర్శిస్తుంది మరియు స్క్రీనింగ్ కమిటీ నుండి సంతృప్తికరమైన నివేదికను అందుకున్న తరువాత గుర్తింపు మంజూరు చేయబడుతుంది.
- శిక్షణా కేంద్రాలకు సమగ్ర నిబంధనలు సీఎస్‌సీ-ఎస్‌పీవీచే ప్రచురించబడిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్‌ఓపీ) ప్రకారము ఉంటాయి.

సీఎస్‌సీ-ఎస్‌పీవీతో పనిచేసే అన్ని సీఎస్‌సీలు శిక్షణా కేంద్రాలుగా పరిగణించబడతాయి మరియు శిక్షణా కేంద్రానికి ఉన్న అన్ని నిబంధనలు మరియు మార్గదర్శకాలు ఈ సీఎస్‌సీలకు కూడా వర్తిస్తాయి.

9.4.1 **శిక్షణా కేంద్రాల పాత్ర:** శిక్షణా కేంద్రాలు ఈ క్రింది వాటికి బాధ్యత కలిగి ఉంటాయి:

- కోర్స్ కొరకు అభ్యర్ధులను నమోదు చేసుకోవడము
- అభ్యర్ధులకు అనుగుణమైన శిక్షణను అందించడము
- హాజరుపట్టీ గుర్తించడము మైర్యు ఆన్‌లైన్ మానిటరింగ్ అప్లికేషన్-కమ్-లర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ ఉపయోగించింది నిరంతర మూల్యీకరణను నిర్వహించడము
- కోర్స్ లో నమోదు చేయబడిన అభ్యర్ధుల రికార్డును నిర్వహించడము, వారి హాజరును ధృవీకరించడము మరియు అభ్యర్ధులు ఆన్‌లైన్ పరీక్షకు హాజరు అవుతారని నిర్ధారించడము.
- శిక్షణా కేంద్రము శిక్షణ పూర్తి అయిన తరువాత కనీసము రెండు సంవత్సరాల వరకు సహకారాన్ని మరియు తోడ్పాటును అందిస్తుంది.
- ప్రతి అభ్యర్ధికి శిక్షణా ఫలితాల విజయాలను నిర్ధారించడము

**9.5** మొబైల్ ఫోన్ ద్వారా విషయాన్ని అందజేయడము ఒక అనుబంధ సదుపాయముగా ప్రతిపాదించబడింది, భౌతిక శిక్షణా విధానములో నేర్చుకున్న అంశాలను రిఫ్రెష్ చేసుకొనుటకు దీనిని అనేకమంది నియో-ఐటీ అక్షరాస్యులచే యాక్సెస్ చేయవచ్చు.

**9.6** ప్రతి లబ్దిదారుడిని ప్రత్యేకంగా గుర్తించుటకు మరియు నకలు జరగకుండా చూసేందుకు ఆధార్ నంబరు ఉపయోగించబడుతుంది.

**9.7** పారదర్శకతను నిలిపి ఉంచేందుకు భాగస్వాములు/కేంద్రాలచే శిక్షణా కార్యక్రమముల గురించి రిపోర్టింగ్/పర్యవేక్షణ కొరకు సీఎస్‌సీ-ఎస్‌పీవీచే తగిన ఆన్-లైన్ రిపోర్టింగ్ యంత్రాంగము ఏర్పాటుచేయబడుతుంది.

**9.8** శిక్షణా భాగస్వాములు/కేంద్రాలు ఎంపికచేయబడిన లబ్దిదారులను తమ శిక్షణా కేంద్రాలకు వచ్చేందుకు ప్రోత్సహిస్తారు మరియు ప్రేరేపిస్తారు మరియు ఈ విషయములో నిర్దేశించబడిన నియమాల ప్రకారముగా శిక్షణను విజయవంతంగా పూర్తి చేయుటను నిర్ధారిస్తారు.

**9.9** శిక్షణ పూర్తి అయిన తరువాత, శిక్షణా భాగస్వాములు/కేంద్రాలు సమయానుసారంగా శిక్షణ అందుకున్న వ్యక్తుల గురించి సీఎస్‌సీ-ఎస్‌పీవీ కి రిపోర్ట్ చేస్తారు.

**9.10** శిక్షణ అందుకున్న అభ్యర్థులు ఒక గుర్తింపు పొందిన ధృవీకరణ ఏజెన్సీ ద్వారా ఆన్‌లైన్ పరీక్ష రాయాలి (శిక్షణ పూర్తి అయిన వెంటనే). నిర్దేశించిన ఫలితాల ప్రామాణికాలను పూర్తిచేసిన అభ్యర్థుల ధృవీకరణ విజయవంతంగా పూర్తి అయిన తరువాత శిక్షణా ఏజెన్సీలకు శిక్షణా ఖర్చును సీఎస్‌సీ-ఎస్‌పీవీ విడుదలచేస్తుంది.

**9.11** శిక్షణ అందుకున్న లబ్దిదారుల ధృవీకరణ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలెక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్‌ఐఈఎల్‌ఐటీ), నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ (ఎన్‌ఐఓఎస్), ఐసీటీ అకాడమీ ఆఫ్ తమిళనాడు (ఐసీటీఏసీటీ), హర్యాణా నాలెడ్జ్ కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌కేసీఎల్), నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఎంట్రప్రెన్యూర్షిప్ అండ్ స్మాల్ బిజినెస్ డెవలప్మెంట్ (ఎన్‌ఐఈఎస్‌బీయూడి) వంటి జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన ధృవీకరణ ఏజెన్సీల ద్వారా దూరమునుండే నిర్వహించబడే ఆన్‌లైన్ పరీక్ష ద్వారా చేయబడుతుంది. ఆన్‌లైన్ మూల్యీకరణను నిర్వహించుటలో ఇటువంటి అనుభవమే ఉన్న మరిన్ని ఏజెన్సీలు కూడా నిర్దేశిత నిబంధనల ఆధారంగా ఈ జాబితాలోకి చేర్చబడతాయి. ధృవీకరణ ప్రక్రియ మృదువుగా సాగిపోయేందుకు ప్రతి రాష్ట్రములో కనీసము ఒక ధృవీకరణ ఏజెన్సీ ఉండేలాగా ప్రయత్నాలు చేయబడుతున్నాయి.

**9.12 పరిశ్రమ, ఎన్‌జీఓలు మరియు ఇతరులచే చేయబడుతున్న వివిధ ఇతర ఐటీ అక్షరాస్యతా ప్రయత్నాలు ఏకీకృతం చేయబడటము:**

దేశములో డిజిటల్ అక్షరాస్యతను విస్తరింపజేయుటకు పరిశ్రమ, ఎన్‌జీవోలు, మరియు ఇతరులచే చేయబడే ఇటువంటి ప్రయత్నాలు ఈ పథకము క్రింద ఏకీకృతము చేయబడతాయి మరియు దీనికి సంబంధించి అవసరమైన సమన్వయము సీఎస్‌సీ-ఎస్‌పీవీ చేస్తుంది. ఈ సందర్భములో సీఎస్‌సీ-ఎస్‌పీవీ వివిధ భాగస్వాముల యొక్క అవసరమైన కేంద్రీకరణను సమన్వయపరుస్తుంది. ఇలాంటి భాగస్వాములు, పరిశ్రమ, ఎన్‌జీఓలు మొదలైన వారి ద్వారా శిక్షణ పొందిన అభ్యర్థులు కూడా గుర్తింపు పొందిన ధృవీకరణ ఏజెన్సీలచే డిజిటల్ అక్షరాస్యతా ధృవీకరణపత్రాలను అందుకొనుటకు పరిగణించబడతారు. ఇలాంటి అభ్యర్థులకు తమ సొంత వనరులు/కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి (సీఎస్ఆర్) ఫండ్స్ ద్వారా ఈ ఏజెన్సీలు శిక్షణను అందిస్తాయి. ఇలాంటి ప్రోత్సాహకాల క్రింద శిక్షణ పొందిన అభ్యర్థులు గుర్తింపు పొందిన ధృవీకరణ ఏజెన్సీలు నిర్వహించే ధృవీకరణ పరీక్షలు వ్రాసేందుకు అర్హత కలిగి ఉంటారు మరియు ధృవీకరణ రుసుము ఆయా ఏజెన్సీలు చెల్లిస్తాయి.

**9.13 వివిధ ఏజెన్సీల పాత్రలు ఽ బాధ్యతలు:**

**9.13.1 ఎంఈఐటీపై:**

i. పథకములో ఏవైనా పాలసీ స్థాయి జోక్యాలకు సంబంధించి నిర్ణయాలు తీసుకొనుటకు సెక్రటరీ, ఎంఈఐటీపై యొక్క చెయిర్మెన్షిప్ క్రింద ఒక **సాధికార కమిటీ** ఏర్పాటు చేయబడింది.
ii. పథకము నిర్దిష్ట కాలపరిమితిలో అమలు అయ్యేలాగా చూసేందుకు మరియు సిఫారసు చేయబడిన ఫండ్ విడుదల కొరకు జేఎస్ (హెచ్ఆర్) ఎంఈఐటీపై యొక్క చెయిర్మన్షిప్ లో **ప్రాజెక్ట్ రివ్యూ అండ్ స్టీరింగ్ గ్రూప్ (పీఆర్‌ఎస్‌జీ)**ను ఎంఈఐటీపై ఏర్పాటుచేసింది.
iii. పీఆర్‌ఎస్‌జీ యొక్క సిఫారసులపై మరియు/లేదా ఎంఈఐటీపై మూల్యీకరణ ద్వారా మరియు ఎంఈఐటీపై ద్వారా ఆమోదించబడిన విధంగా అమలుచేసే ఏజెన్సీకి అవసరమైన నిధులను అందించడము.
iv. ఈ పథకము యొక్క పురోగతికి సంబంధించిన సమస్యలను త్వరితపరచడము, సంబంధిత ప్రభుత్వ విభాగాలు/సంస్థలు/ఇన్స్టిట్యూషన్లు మరియు సంబంధిత ఇతర ఏజెన్సీలతో సమన్వయము కొరకు అవసరమైన మార్గదర్శనాన్ని అందించడము.
v. పథకానికి సంబంధించిన మరే ఇతర సమస్యలనైనా మరియు అంశాలనైనా చేపట్టటము.

**9.13.2 ప్రోగ్రామ్ మేనేజ్మెంట్ యూనిట్ (పీఎంయూ):**

ప్రోగ్రామ్ మేనేజ్మెంట్ యూనిట్ అనేది పీఎంజీడీఐఎస్‌హెచ్‌ఏ పథకము యొక్క అమలు కొరకు సీఎస్‌సీ ఈ-గవర్నెన్స్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ (సీఎస్‌సీ-ఎస్‌పీవీ) అధీనములో ఏర్పాటు చేయబడుతుంది. పీఎంయూ పథకము యొక్క అమలు, నిర్వహణ మరియు పర్యవేక్షణకు సంబంధించి ఎంఈఐటీవై కు అవసరమైన సహకారాన్ని అందిస్తుంది. సీఎస్‌సీ-ఎస్‌పీవీ:పీఎంయూ ఈ క్రింది ప్రధానమైన పనులు/కార్యకలాపాలను నిర్వహిస్తుంది:

i. మొత్తం పథకము యొక్క సమన్వయము, అమలు మరియు నిర్వహణ
ii. పీఎంజీడీఐఎస్‌హెచ్‌ఏ లాంటి ఇనీషియేటివ్స్ లో ఉన్న పరిశ్రమలు, ఎన్‌జీఓలు, మొదలైన ఇతర స్టేక్‌హోల్డర్స్ తో సహా వివిధ స్టేక్‌హోల్డర్స్ కు సహకరించడము.
iii. వివిధ స్టేక్‌హోల్డర్స్/నిపుణుల సంప్రదింపుతో పాఠ్యప్రణాళిక ఫ్రేమ్‌వర్క్/కోర్స్ పేర్-బహుళభాశా విషయాన్ని రూపొందించడము
iv. ఎన్ఐఈఎల్ఐటీ, ఇగ్నూ, ఎన్ఐఓఎస్ మొదలైన గుర్తింపుపొందిన ఏజెన్సీల సంప్రదింపుతో శిక్షణా మౌలికసదుపాయాలు, ప్రాయోగశాలలు, ఫాకల్టీ/శిక్షకులు, మొదలైన అంశాలకు సంబంధించి శిక్షణా సంస్థల గుర్తింపు కొరకు మార్గదర్శకాలను మరియు నిబంధనలను తయారుచేయడము. అంతేకాకుండా అందించబడిన శిక్షణ, ఫాకల్టీ, కేంద్రము వద్ద మౌలికసదుపాయాలు మొదలైనవాటి నాణ్యతకు సంబంధించి సమయానుసార పర్యవేక్షణ మరియు మూల్యీకరణ కొరకు నిబంధనలను తయారుచేయడము.
v. లబ్దిదారుల ఎంపిక, అభ్యర్థుల నమోదు మరియు శిక్షణ యొక్క పర్యవేక్షణ్ కొరకు నిబంధనలను రూపొందించడము.
vi. ధృవీకరణ ఏజెన్సీల సంప్రదింపుతో పరీక్ష మరియు ధృవీకరణ నిబంధనలను తయారుచేయడము.
vii. మొబైల్ ఫోన్ల ద్వారా ఈ-కంటెంట్ ను అందించడము.
viii. వివిధ స్టేక్‌హోల్డర్స్ కొరకు పథకము గురించి అవగాహనను సృష్టించుటకు వర్క్‌షాప్స్/సెమినార్స్ మరియు ఇతర అవగాహనా ప్రచారాలను నిర్వహించడము/
ix. డబల్ అకౌంటింగ్ లేకుండా చూసేందుకు మరియు సరైన పర్యవేక్షణను నిర్ధారించుటకు ఆధార్ గుర్తింపు ఆధారంగా తగిన పర్యవేక్షణా యంత్రాంగాన్ని సృష్టించడము.
x. పథకాన్ని పర్యవేక్షించుటకు ఎంఈఐటీవైకు మరియు రాష్ట్ర ప్రభుత్వము/జిల్లా పరిపాలనకు సమయానుసార సమాచారాన్ని అందించడము.
xi. కేటాయించబడిన కాలపరిమితిలో మరియు బడ్జెట్ లో అన్ని డెలివరబుల్స్ పూర్తి చేయబడ్డాయని నిర్ధారించడము. ఏవైనా ఉల్లంఘనల గురించి ఆమోదము కొరకు ఎంఈఐటీవై కు సబ్మిట్ చేయాలి.
xii. ఆధార్ అనుసంధాన నమోదు కొరకు మరియు లబ్దిదారుల పరీక్ష కొరకు తగిన యంత్రాంగాన్ని ఏర్పరచాలి.
xiii. ఎంఈఐటీవై యొక్క ఆమోదముతో ఒక మూడవ పార్టీ ద్వారా పథకము యొక్క ఇంపాక్ట్ అసెస్మెంట్ స్టడీ(స్).
xiv. ఓపెన్ సోర్స్ టెక్నాలజీస్ ఉపయోగించి పథకము కొరకు కేంద్రీకృతమైన పోర్టల్ ను రూపొందించడము. ఈ పోర్టల్ లో i) శిక్షణా భాగస్వామి/కేంద్రముగా చేర్చబడుటకు డాక్యుమెంట్ల యొక్క ఆన్‌లైన్ అడ్మిషన్ ii) డాష్ బోర్డ్ యాక్సెస్ iii) అభ్యర్థుల నమోదు/అప్‌డేషన్ iv) కంటెంట్ యొక్క సెంట్రల్ రెపాసిటరీ v) ఆధార్ ఎనేబుల్ చేయబడిన దూరము నుండి నిర్వహించబడే పరీక్ష ద్వారా డిజిటల్ అక్షరాస్యత యొక్క మూల్యీకరణ ఉ ధృవీకరణ. vi) డ్రిల్ డౌన్ డేటా యాక్సెస్ మరియు vii) రిపోర్టింగ్.
xv. 22 అనుసూచిత భాషలలో శిక్షణా విషయాలు అందుబాటులో ఉంచేందుకు మొబైల్ యాప్ ను రూపొందించడము.
xvi. ఈ క్రింది ప్రక్రియల కొరకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ అందుబాటులో ఉంచబడతాయి:
   - పీఎంజీడీఐఎస్‌హెచ్‌ఏ క్రింద అభ్యర్థుల నమోదు మరియు శిక్షణ

- పీఎంజీడీఐఎస్‌హెచ్ఏ క్రింద శిక్షణా భాగస్వాములు/కేంద్రాల చేరిక/తొలగింపు
- పీఎంజీడీఐఎస్‌హెచ్ఏ లో పరీక్ష
- పీఎంజీడీఐఎస్‌హెచ్ఏ చెల్లింపు ప్రక్రియ

xvii. అమలు యొక్క సమయానుసార సమీక్ష ఎంఈఐటీపై సెక్రటరీ ఆధ్వర్యములో సీఎస్‌సీ-ఎస్‌పీవీ బోర్డ్ చే నిర్వహించబడుతుంది.

**9.13.3 రాష్ట్ర/యూటీ ప్రభుత్వములు:**

(i) అమలు కొరకు వ్యూహాలను ప్రణాళిక చేయుటకు ప్రధాన సెక్రటరీ (ఐటీ) యొక్క ఆధ్వర్యములో **రాష్ట్ర స్థాయి కమిటీ**. ఈ కమిటీ యొక్క కంపోజిషన్ మరియు రిఫరెన్స్ యొక్క నియమాలు **అనుబంధం-II యొక్క భాగము I** లో చూడవచ్చు.

(ii) **స్టేట్ ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీ (ఎస్ఐఏ):** ఈ పథకము కాలపరిమితిలోపల లక్ష్యాలను సాధించుటకు రాష్ట్ర/యూటీ ఏజెన్సీలను వాటి గుర్తింపుపొందిన అమలు ఏజెన్సీల ద్వారా అమలు ప్రక్రియలో ముఖ్యమైన పత్ర పోషించాలని ఆశిస్తుంది. వాటి గుర్తింపు పొందిన అమలు ఏజెన్సీల ద్వారా రాష్ట్రాలు మరియు యూటీల పాత్ర ఈ విధంగా ఉంటుంది:

i. ఎస్ఐఏ రాష్ట్ర ప్రభుత్వము/యూటీ తరపున సీఎస్‌సీ-ఎస్‌పీవీతో ఒక ఎంఓయూ చేసుకోవాలి డబ్ల్యూ.ఆర్.టీ. పథకము యొక్క అమలు.

ii. రాష్ట్రాలు/యూటీల వద్ద ఉన్న వనరులను సీఎస్‌సీ-ఎస్‌పీవీతో పంచుకునేందుకు సదుపాయముచేయడము.

iii. అర్హత కలిగిన అభ్యర్థులను గుర్తించుటకు మరియు ఎంపికచేయుటకు వివిధ ఏజెన్సీలతో కలవడము, ఇంటరాక్ట్ చేయడము మరియు సహకరించడము.

iv. పతహకము యొక్క పర్యవేక్షణ కొరకు వివిధ రాష్ట్ర/జిల్లా/పంచాయితీ స్థాయి కమిటీల ఏర్పాటుకొరకు వివిధ ప్రభుత్వ ఏజెన్సీలు/స్టేక్‌హోల్డర్లను కలవడము, ఇంటరాక్ట్ చేయడము మరియు సహకరించడము.

v. పంచాయితీలలో పథకము యొక్క వాస్తవ అమలు కొరకు వివిధ శిక్షణా ఏజెన్సీలను ఎంపిక చేయడము, కలవడము మరియు సహకరించడము (సీఎస్‌సీ-ఎస్‌పీవీ సంప్రదింపుతో)

vi. సమీప డిజిటల్ అక్షరాస్యత శిక్షణా కేంద్రాలకు అభ్యర్థులను పంపించడాన్ని సులభతరంచేయుట.

(iii) బ్లాక్ స్థాయిలో అమలును పర్యవేక్షించుటకు జిల్లా మేజిస్ట్రేట్/కలెక్టర్ ఆధ్వర్యములో **జిల్లా స్థాయి కమిటీ.** కమిటీ యొక్క కంపోజిషన్ మరియు రిఫరెన్స్ నిబంధనలను **అనుబంధము II** యొక్క **భాగము II** లో చూడవచ్చు.

**9.13.4 ఎన్ఐఈఎల్ఐటీ, ఎన్ఐఓఎస్, హెచ్‌కేసీఎల్, ఐసీటీఏసీటీ, ఎన్ఐఈఎస్‌బీయూడి వంటి ధృవీకరణ ఏజెన్సీలు:**

i. సీఎస్‌సీ-ఎస్‌పీవీ యొక్క సంప్రదింపుతో డిజిటల్ అక్షరాస్యత శిక్షణ యొక్క రూపకల్పన, అభివృద్ధి, అందించుట, మూల్యీకరణ మరియు ధృవీకరణ కొరకు ఒక యంత్రాంగాన్ని, ప్రామాణిక నిబంధనలను మరియు మార్గదర్శకాలను తయారుచేయడము.

ii. డిజిటల్ అక్షరాస్యతకు సంబంధించి లబ్దిదారుడు అందుకున్న సామర్థ్యాన్ని మూల్యీకరించుట మరియు ధృవీకరించుట.

**9.13.5** పథకము యొక్క అమలులో శిక్షణ మరియు క్రియాశీలక భాగస్వామ్యము కొరకు వారి మౌలికసదుపాయాలను ఉపయోగించుకొనుటకు ప్రభుత్వ/ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాల యొక్క ప్రమేయాన్ని సీఎస్‌సీ-ఎస్‌పీవీ కనుగొంటుంది.

**10.0 డిజిటల్ అక్షరాస్యత శిక్షణ మరియు కోర్స్ కాలవ్యవధి:**

## 10.1 విస్తృత కంటెంట్ అవుట్‌లైన్:

| మాడ్యూల్ పేరు |
|---|
| డిజిటల్ పరికరాల పరిచయము |
| డిజిటల్ పరికరాలను ఉపయోగించడము |
| ఇంటర్నెట్ గురించిన పరిచయము |
| ఇంటర్నెట్ ఉపయోగించి కమ్యూనికేషన్స్ |
| ఇంటర్నెట్ యొక్క అనువర్తనాలు (సిటిజన్–సెంట్రిక్ సేవలు; నగదురహిత లావాదేవీలను చేయుటకు కొరకు డిజిటల్ ఆర్థిక సాధనాల వినియోగము) |
| **మొత్తం కాలవ్యవధి : 20 గంటలు** |

## 10.2 శిక్షణా ఫలితాలు / సమర్థతా ప్రామాణికాలు:

- డిజిటల్ పరికరాల యొక్క ప్రాథమికతలను (పరిభాష, నావిగేషన్ మరియు పనితీరు) ను అర్థంచేసుకోవడము.
- సమాచారాన్ని యాక్సెస్ చేయుటకు, సృష్టించుటకు, నిర్వహించుటకు మరియు షేర్ చేయుటకు డిజిటల్ పరికరాలను ఉపయోగించడము.
- సమర్థవంతమైన మరియు బాధ్యతాయుతమైన విధానములో బ్రౌజ్ చేయుటకు ఇంటర్నెట్ ను ఉపయోగించడము.
- సమర్థవంతంగా కమ్యూనికేట్ చేయుటకు సాంకేతికతను ఉపయోగించడము.
- డిజిటల్ ఆర్థిక సాధనాలను (యూఎస్ఎస్‌డీ/యూపీఐ/ఈవాలెట్/ఏఈపీఎస్/కార్డ్/పీఓఎస్) ఉపయోగించి నగదురహిత లావాదేవీలను నిర్వహించడము.
- డిజిటల్ లాకర్ ఉపయోగించడము
- ఆన్‌లైన్ సిటిజన్ సెంట్రిక్ సేవలను ఉపయోగించడము
- దైనందిన జీవితములో, సామాజిక జీవితములో మరియు పని వద్ద డిజిటల్ సాంకేతికత యొక్క పాత్రను అభినందించడము.

10.3 ఈ క్రిందివాటి ప్రకారము వివిధ స్టేక్‌హోల్డర్లతో సంప్రదించి సీఎస్‌సీ–ఎస్‌పీవీ విషయ రూపకల్పన/ కూర్పు/ నిర్వహణ/ కంటెంట్ బ్యాంక్ యొక్క సమూహనం–సృష్టి మొదలైన పనులను నిర్వహిస్తుంది:

i. డిజిటల్ అక్షరాస్యతా శిక్షణ కొరకు రూపొందించబడిన అంశము ఆంగ్ల భాష కాకుండా భారతదేశములోని 22 అనుసూచిత భాషలలో కూడా అందుబాటులో ఉంచబడుతుంది. 22 అనుసూచిత భాషలలో ఒకమొబైల్ 'యాప్' అందుబాటులోకి తేబడుతుంది, తద్వారా శిక్షణా అంశాలు డౌన్‌లోడ్ చేసుకోబడవచ్చు మరియు అవసరమైనప్పుడు తిరిగి ఉపయోగించుకోవచ్చు.

ii. చదవలేని మరియు వ్రాయలేని వారి కొరకు ఆడియో/వీడియో/స్పర్శ మొదలైన వాటి ఆధారంగా విషయము రూపొందించబడుతుంది. చదవగలిగిన మరియు వ్రాయగలిగిన వారి కొరకు టెక్స్ట్, నిర్మాణాత్మకమైన, ఆడియో, వీడియో మరియు అప్లికేషన్ల ఆధారిత అంశాలు అందుబాటులోకి తీసుకొనిరాబడతాయి. టార్గెట్ లబ్దిదారుల కొరకు స్థానిక/ప్రాంతీయ వనరులను ఉపయోగించి ప్రత్యేకమైన అంశాలను రూపొందించుటకు ప్రయత్నాలు చేయబడతాయి.

iii. ఈ క్రింద సూచించబడిన ఉత్తమ సిటిజన్ సెంట్రిక్ పథకాలు పాఠ్యప్రణాళికలో చేర్చబడతాయి:
- జీ2సీ సర్వీసెస్–కుల ధృవీకరణపత్రము, స్థిరనివాస ధృవీకరణపత్రము, ఆదాయ ధృవీకరణపత్రము
- యూఐడీఏఐ సేవలు
- బ్యాంకింగ్ సేవలు

- ఐఆర్‌సీటీసీ–రైల్వే రిజర్వేషన్
- బీమా
- టెలిఫోన్/డేటా కార్డ్ రీచార్జ్
- ఎన్నికల ఐడీ ముద్రణ
- విద్యుత్–బిల్లు చెల్లింపు
- పాన్ కార్డ్
- పాస్‌పోర్ట్

iv. మొబైల్ ఫోన్ల ద్వారా నగదురహిత లావాదేవీలను ప్రోత్సహించడము ప్రభుత్వము యొక్క ముఖ్య ఉద్దేశము కావడము వలన, కోర్స్ కంటెంట్ లో డిజిటల్ వాలెట్స్, మొబైల్ బ్యాంకింగ్, యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ (యూపీఐ), అన్‌స్ట్రక్చర్డ్ సప్లిమెంటరీ సర్వీస్ డేటా (యూఎస్ఎస్‌డీ) మరియు ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్ (ఏఈపీఎస్), పీఓఎస్ మొదలైనవాటికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

v. లబ్దిదారుల అవసరాలను అనుసరించి విషయాన్ని మార్చేందుకు విషయ వృద్ధి కొరకు లబ్దిదారులు మరియు శిక్షకుల నుండి తగిన ఫీడ్‌బ్యాక్ తీసుకోబడుతుంది.

vi. ఇంటర్నెట్ బ్రౌజర్ ఓపెన్ చేయడము, సమాచారము కొరకు బ్రౌజ్ చేయడము, సమాచారము కొరకు వెతకడము, ఆడియో మరియు వీడియోలను వినడము మరియు చూడడము మొదలైన వివిధ అప్లికేషన్ల ద్వారా నావిగేట్ చేయుటకు డిజిటల్ యాక్సెస్ పరికరాలను (కంప్యూటర్లు, టాబ్లెట్లు మొదలైనవి) ఉపయోగించడము/ఆపరేటింగ్ పై ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

vii. ఈ రంగములో ఉన్న వివిధ ఏజెన్సీలు రూపొందించిన ఇతర డిజిటల్ అక్షరాస్యతా కోర్సులను కూడా డిజిటల్ అక్షరాస్యత శిక్షణను అందించుటకు పరిగణించబడతాయి.

viii. సీఎస్‌సీ–ఎస్‌పీవీ ఎన్ఐఈఎల్ఐటీ, ఇగ్నూ, ఎన్ఐఓఎస్, యునెస్కో, డీఈఎఫ్, మార్పు కొరకు ఐటీ, ఐఐఎంసీ, ఇంటెల్, ఎన్ఏఎస్ఎస్‌సీఓఎం, నిట్, పీఎంజీడీఐఎస్‌హెచ్ఏ భాగస్వాములు మొదలైన సంస్థల నుండి తీసుకోబడిన సభ్యులు కలిగిన ఒక టెక్నికల్ కమిటీ ఏర్పాటు చేస్తుంది. ఈ సభ్యులు విషయాలను ఆమోదిస్తారు. ఒక బహుళభాషా కేంద్రీకృత విషయ సముదాయాన్ని, ముఖ్యంగా గ్రామీణ జనాభాకు సంబంధించినది, సీఎస్‌సీ–ఎస్‌పీవీ రూపొందిస్తుంది.

**11.0 ఆర్థిక సహకారము:**

**11.1 శిక్షణ రుసుము:** ప్రతి అభ్యర్థి నుండి రూ. 300/- శిక్షణా రుసుము ఆయా శిక్షణా భాగస్వాములు/కేంద్రాలకు వారు శిక్షణ అందించిన అభ్యర్థుల విజయవంతమైన ధృవీకరణ తరువాత సీఎస్‌సీ–ఎస్‌పీవీ ద్వారా చెల్లించబడుతుంది.

పై ఏజెన్సీలకు చెల్లింపు విడుదల డీఈజీఎస్ నుండి ఒక ఫీడ్‌బ్యాక్/ఇన్‌పుట్ తో సాధించబడిన ఫలితాలకు జతపడి ఉంటుంది. వీటిల్లో ఒక శిక్షణార్థి సొంత ఈ–మెయిల్ ఖాతాను సృష్టించుకోవడము, ఒక ఈ–మెయిల్ పంపించడము, ఒక డిజిటల్ లాకర్ ఓపెన్ చేయడము, ఈ–రైల్ టికెట్ బుక్ చేయడము, విద్యుత్/నీటి బిల్లుల ఈ–చెల్లింపు, పాస్‌పోర్ట్ కొరకు ఆన్‌లైన్ లో దరఖాస్తు చేయడము, ఒక డిజిటల్ చెల్లింపు చేయడము లేదా ఈ–కేవైసీ నిబద్ధతను ఎనేబుల్ చేయడము, పాన్ కార్డు కొరకు దరఖాస్తు చేయడము, మొబైల్ రీచార్జ్, ఏఈపీఎస్/యూఎస్ఎస్‌డీ/యూపీఐ/ఈ–వాలెట్ మొదలైన జీ2సీ సేవలను యాక్సెస్ చేయడము వంటివి ఉంటాయి.

**11.2 పరీక్ష రుసుము/ధృవీకరణ ఖర్చు:** ప్రతి అభ్యర్థికి పరీక్ష రుసుము రూ. 70/–. ఈ రుసుము అభ్యర్థుల మూల్యీకరణ మరియు ధృవీకరణ కొరకు నేరుగా నమోదు చేయబడిన ధృవీకరణ ఏజెన్సీలకు చెల్లించబడుతుంది.

**11.3 రాష్ట్రాలు/యూటీలకు ఆర్థిక సహకారము:** స్టేట్ ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీలు పథకము యొక్క ఓవర్‌హెడ్ ఖర్చు మరియు పర్యవేక్షణ కొరకు ప్రతి అభ్యర్థికి సగటున రూ. 2/– ప్రకారము సీఎస్‌సీ–ఎస్‌పీవీ నుండి

అందుకునేందుకు అర్హత కలిగి ఉంటాయి.

12. **ఇంపాక్ట్ అసెస్మెంట్ స్టడీ:** ఇంపాక్ట్ అసెస్మెంట్ స్టడీ(లు) ఒక స్వతంత్ర మూడవ పార్టీచే నిర్వహించబడతాయి. ఎలెక్ట్రానిక్స్ మరియు సమాచార సాంకేతికత మంత్రిత్వశాఖ తగిన ఇన్స్టిట్యూషన్లు/సంస్థలను అధ్యయనాన్ని నిర్వహించుటకు ఏర్పాటుచేస్తుంది.

13. సీఎస్‌సీ-ఎస్‌పీవీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఆయా రాష్ట్రాలు/జిల్లాలు/సబ్-జిల్లా (బ్లాక్స్)/గ్రామ పంచాయితీల వద్ద అకాడెమియాల ప్రమేయముతో **పథకము యొక్క సామాజిక ఆడిటింగ్** న్రివహిస్తుంది. సీఎస్‌సీ-ఎస్‌పీవీ పథకము యొక్క సోషల్ మరియు అవుట్‌కమ్ మూల్యీకరణను సమయానుసారంగా నిర్వహించుటకు విశ్వవిద్యాలయాలు/కళాశాలలతో టై-అప్ చేసుకుంటుంది.

14. పథకము క్రింద కవర్ చేయబడే 6 కోట్ల లబ్దిదారుల యొక్క వివరాలు, తగిన కన్వర్జెన్స్ కొరకు ఎం/ఓ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంట్రప్రెన్యూర్షిప్, స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ మిషన్స్, సెక్టార్ స్కిల్ కౌన్సిల్స్ తో పంచుకోబడతాయి మరియు దేశములో స్కిల్లింగ్/ఉపాధి ఎకో-వ్యవస్థను బలోపేతం చేయుటకు వారు అమలుచేసే ఇతర నైపుణ్య వికాస పథకాలకు లింకెజెస్ ను ఫార్వర్డ్ చేయబడతాయి.

అనుబంధము-I

## డిజిటల్ అక్షరాస్యత కొరకు సూచనాత్మక రాష్ట్ర/యూటీ ప్రకార లక్ష్యాలు

| క్ర సం. | రాష్ట్రాలు/యూటీలు | లక్ష్యము |
|---|---|---|
| 1 | ఉత్తరప్రదేశ్ | 11171000 |
| 2 | బీహార్ | 6630000 |
| 3 | పశ్చిమ బెంగాల్ | 4481000 |
| 4 | మహారాష్ట్ర | 4433000 |
| 5 | మధ్యప్రదేశ్ | 3784000 |
| 6 | రాజస్థాన్ | 3712000 |
| 7 | కర్ణాటక | 2705000 |
| 8 | తమిళనడు | 2679000 |
| 9 | ఒడిశా | 2517000 |
| 10 | గుజరాత్ | 2497000 |
| 11 | ఆంధ్రప్రదేశ్ | 2028000 |
| 12 | తెలంగాణ | 2028000 |
| 13 | అస్సాం | 1929000 |
| 14 | ఝార్ఖండ్ | 1803000 |
| 15 | ఛత్తీస్ఘడ్ | 1412000 |
| 16 | కేరళ | 1257000 |
| 17 | పంజాబ్ | 1247000 |
| 18 | హర్యాణ | 1191000 |
| 19 | జమ్మూ ఒ కాశ్మీర్ | 658000 |
| 20 | ఉత్తరాఖాండ్ | 506000 |
| 21 | హిమాచల్ ప్రదేశ్ | 444000 |
| 22 | త్రిపుర | 195000 |
| 23 | మేఘాలయ | 171000 |
| 24 | మణిపూర్ | 137000 |
| 25 | నాగాల్యాండ్ | 101000 |
| 26 | అరుణాచల్ ప్రదేశ్ | 77000 |
| 27 | గోవా | 40000 |
| 28 | మిజోరామ్ | 38000 |
| 29 | సిక్కిం | 33000 |
| 30 | ఎన్‌సీటీ ఆఫ్ ఢిల్లీ | 30000 |
| 31 | పుదుచ్చేరి | 28000 |
| 32 | అండమాన్ ఒ నికోబార్ ద్వీపాలు | 18000 |
| 33 | దాద్ర ఒ నాగర్ హవేలి | 13000 |
| 34 | దమన్ ఒ డియో | 4000 |
| 35 | చండీఘడ్ | 2000 |
| 36 | లక్షద్వీప్ | 1000 |
| | **మొత్తము** | **60000000** |

**గమనిక: రాష్ట్రము/యూటీల ప్రకారంగా లక్ష్యాలు పనితీరు ఆధారంగా మారవచ్చు.**

మహానగరాలలో కవర్ అయ్యే పట్టణాలు పథకము నుండి మినహాయించబడతాయి (జాబితా జతచేయబడింది)

## పథకము క్రింద కవర్ కాని పట్టణాల జాబితా

| క్ర సం. | రాష్ట్రము పేరు | పట్టణము పేరు | పట్టణ జనాభా (భారత సెన్సస్ 2011 ప్రకారముగా) |
|---|---|---|---|
| 1 | మహారాష్ట్ర | గ్రేటర్ ముంబై (ఎం.కార్ప్) | 1,24,78,447 |
| 2 | ఎన్‌సీటీ ఆఫ్ ఢిల్లీ | డీఎంసీ (యూ)(ఎం కార్ప్) | 1,10,07,835 |
| 3 | కర్ణాటక | బృహత్ బెంగళూరు మహానగర పాలికె (బీబీఎంపీ)(ఎం కార్ప్) | 84,25,970 |
| 4 | ఆంధ్ర ప్రదేశ్ | గ్రేటర్ హైదరాబాద్ (ఎం కార్ప్) | 68,09,970 |
| 5 | గుజరాత్ | అహ్మదాబాద్(ఎం కార్ప్) | 55,70,585 |
| 6 | తమిళనాడు | చెన్నై (ఎం కార్ప్) | 46,81,087 |
| 7 | పశ్చిమ బెంగాల్ | కోల్‌కత్త(ఎం కార్ప్) | 44,86,679 |
| 8 | గుజరాత్ | సూరత్ (ఎం కార్ప్) | 44,62,002 |
| 9 | మహారాష్ట్ర | పూణె(ఎం కార్ప్) | 31,15,431 |
| 10 | రాజస్థాన్ | జైపూర్ (ఎం కార్ప్) | 30,73,350 |
| 11 | ఉత్తర్ ప్రదేశ్ | లక్నో (ఎం కార్ప్) | 28,15,601 |
| 12 | ఉత్తర్ ప్రదేశ్ | కాన్పూర్ (ఎం కార్ప్) | 27,67,031 |
| 13 | మహారాష్ట్ర | నాగపూర్ (ఎం కార్ప్) | 24,05,421 |
| 14 | మధ్యప్రదేశ్ | ఇండోర్ (ఎం కార్ప్) | 19,60,631 |
| 15 | మహారాష్ట్ర | థానె (ఎం కార్ప్) | 18,18,872 |
| 16 | మధ్యప్రదేశ్ | భోపాల్ (ఎం కార్ప్) | 17,95,648 |
| 17 | ఆంధ్ర ప్రదేశ్ | గ్రేటర్ విశాఖపట్టణం మునిసిపల్ కార్పొరేషన్ (ఎంసీ) | 17,30,320 |
| 18 | మహారాష్ట్ర | పింప్రి–చించ్వాడ్ (ఎం కార్ప్) | 17,29,359 |
| 19 | బీహార్ | పాట్న (ఎం కార్ప్) | 16,83,200 |
| 20 | గుజరాత్ | వడోదరా (ఎం కార్ప్) | 16,66,703 |
| 21 | పంజాబ్ | లూథియాన (ఎం కార్ప్) | 16,13,878 |
| 22 | ఉత్తర్ ప్రదేశ్ | ఆగ్రా (ఎం కార్ప్) | 15,74,542 |
| 23 | మహారాష్ట్ర | నాసిక్ (ఎం కార్ప్) | 14,86,973 |
| 24 | హర్యాణా | ఫరీదాబాద్ (ఎం కార్ప్) | 14,04,653 |
| 25 | ఉత్తర్ ప్రదేశ్ | మీరట్ (ఎం కార్ప్) | 13,09,023 |
| 26 | గుజరాత్ | రాజ్‌కోట్ (ఎం కార్ప్) | 12,86,995 |
| 27 | మహారాష్ట్ర | కల్యాణ్–డోంబివలి (ఎం కార్ప్) | 12,46,381 |
| 28 | మహారాష్ట్ర | వాసై విరార్ నగరము (ఎం కార్ప్) | 12,21,233 |
| 29 | ఉత్తర్ ప్రదేశ్ | వారణాసి (ఎం కార్ప్) | 12,01,815 |
| 30 | జమ్మూ ఒ కాశ్మీర్ | శ్రీనగర్ (ఎం కార్ప్) | 11,92,792 |
| 31 | మహారాష్ట్ర | ఔరంగాబాద్ (ఎం కార్ప్) | 11,71,330 |
| 32 | జార్ఖండ్ | ధన్‌బాద్ (ఎం కార్ప్) | 11,61,561 |
| 33 | పంజాబ్ | అమృత్‌సర్ (ఎం కార్ప్) | 11,32,761 |
| 34 | మహారాష్ట్ర | నవీ ముంబై (ఎం కార్ప్) | 11,19,477 |
| 35 | ఉత్తర్ ప్రదేశ్ | అలహాబాద్ (ఎం కార్ప్) | 11,17,094 |
| 36 | జార్ఖండ్ | రాంచీ (ఎం కార్ప్) | 10,73,440 |
| 37 | పశ్చిమ బెంగాల్ | హోరా(ఎం కార్ప్) | 10,72,161 |

| | | | |
|---|---|---|---|
| 38 | తమిళనాడు | కోయంబత్తూర్ (ఎం కార్ప్) | 10,61,447 |
| 39 | మధ్య ప్రదేశ్ | జబల్‌పూర్ (ఎం కార్ప్) | 10,54,336 |
| 40 | మధ్య ప్రదేశ్ | గ్వాలియర్ (ఎం కార్ప్) | 10,53,505 |
| 41 | ఆంధ్ర ప్రదేశ్ | విజయవాడ (ఎం కార్ప్) | 10,48,240 |
| 42 | రాజస్థాన్ | జోధ్‌పూర్ (ఎం కార్ప్) | 10,33,918 |
| 43 | తమిళనాడు | మధురై (ఎం కార్ప్) | 10,16,885 |
| 44 | చత్తీస్‌ఘడ్ | రాయ్‌పూర్ (ఎం కార్ప్) | 10,10,087 |
| 45 | రాజస్థాన్ | కోట (ఎం కార్ప్) | 10,01,365 |
| 46 | అస్సాం | గౌహతి (ఎం కార్ప్) | 9,63,429 |
| 47 | చండీగఢ్ | చండీఘడ్ (ఎం కార్ప్) | 9,60,787 |
| 48 | మహారాష్ట్ర | సోలాపూర్ (ఎం కార్ప్) | 9,51,118 |
| 49 | కర్ణాటక | హుబ్లీ–ధార్వాడ్ (ఎం కార్ప్) | 9,43,857 |
| 50 | ఉత్తర్ ప్రదేశ్ | బరేలి (ఎం కార్ప్) | 8,98,167 |

**అనుబంధం -II**

**పీఎంజీడీఐఎస్‌హెచ్ఏ పథకము క్రింద రాష్ట్రాలు/యూటీల ప్రకారముగా ఏర్పాటుచేయబడవలసిన కమిటీలు**

**I. రాష్ట్రస్థాయి కమిటీ – ఆయా రాష్ట్రాల చీఫ్ సెక్రటరీ/యూటీ యొక్క అడ్మినిస్ట్రేటర్ చే ఏర్పాటుచేయబడాలి.**

**కంపోజిషన్**

**చెయిర్మన్ – ప్రధాన సెక్రటరీ (ఐటీ)**

**సభ్యులు:**

1. ప్రాథమిక విద్య విభాగము యొక్క ప్రతినిధి
2. పంచాయితీ రాజ్ యొక్క ప్రతినిధి
3. సాంఘిక సంక్షేమ శాఖ ప్రతినిధి
4. మహిళా శిశు సంక్షేమశాఖ యొక్క ప్రతినిధి
5. రాష్ట్ర ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీ (ఎస్ఐఏ) యొక్క ప్రతినిధి
6. రాష్ట్ర ఇన్ఫర్మాటిక్స్ అధికారి – ఎస్ఐఒ, ఎన్ఐసీ
7. సీఎస్సీ–ఎస్‌పీవీ యొక్క ప్రతినిధి
8. ప్రత్యేక సెక్రటరీ (ఐటీ)/ జాయింట్ సెక్రటరీ (ఐటీ) – మెంబర్ సెక్రటరీ

- చెయిర్మన్ అనుమతితో కమిటీ తన సమావేశాలలో దేనిలో అయినా ప్రత్యేక ఆహ్వానితు(లు)గా పాల్గొనేందుకు తగినవారని భావించే ఇతర వ్యక్తి(లు) ని ఎంచుకోవచ్చు లేదా ఆహ్వానించవచ్చు.

**రిఫరెన్స్ నిబంధనలు**

- కమిటీ య్ ఒక్క రిఫరెన్స్ నిబంధనలు ఈ విధంగా ఉంటాయి:
  - రాష్ట్రములో పీఎంజీడీఐఎస్‌హెచ్ఏ పథకము యొక్క అమలును క్రమానుసారంగా పర్యవేక్షించడము మరియు వేగవంతము చేయడము
  - రాష్ట్రములో పథకము యొక్క అమలులో నిమగ్నము అయిన శిక్షణా కేంద్రాలు/భాగస్వాములచే లేవనెత్తబడిన సమస్యలు/ఎదుర్కొన్న సమస్యలపై అనుసరణ చర్యలను సిఫారసు చేయడము
  - రాష్ట్రములో ప్రాజెక్ట్ యొక్క అమలుకు సంబంధించిన మరేదైనా సమస్య
- కమిటీ కనీసము రెండు నెలలకు ఒకసారి అయినా సమావేశము కావాలి.

**II.** **జిల్లా స్థాయి కమిటీ – [ఆయా రాష్ట్రాలు/యూటీలచే ఏర్పాటుచేయబడాలి]**

**<u>కంపోజిషన్</u>**

**చెయిర్మన్ – జిల్లా మేజిస్ట్రేట్/కలెక్టర్**

**సభ్యులు:**

1. ప్రాథమిక విద్య విభాగము యొక్క ప్రతినిధి
2. మహిళా శిశు సంక్షేమశాఖ యొక్క ప్రతినిధి
3. రాష్ట్ర ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీ (ఎస్ఐఏ) యొక్క ప్రతినిధి
4. జిల్లా ఈ–గవర్నెన్స్ సొసైటీ యొక్క ప్రతినిధి
5. డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మాటిక్స్ అధికారి (డీఐఓ)–ఎన్ఐసీ
6. బ్లాక్ డెవలప్మెంట్ అధికారి
7. సీఈఓ–జిల్లా/డిస్ట్రిక్ట్ పంచాయితీ
8. జిల్లా కో–ఆర్డినేటర్, సీఎస్సీ–ఎస్పీవీ – మెంబర్ సెక్రటరీ

- చెయిర్మన్ అనుమతితో కమిటీ తన సమావేశాలలో దేనిలో అయినా ప్రత్యేక ఆహ్వానితు(లు)గా పాల్గొనేందుకు తగినవారని భావించే ఇతర వ్యక్తి(లు) ని ఎంచుకోవచ్చు లేదా ఆహ్వానించవచ్చు.

**<u>రిఫరెన్స్ నిబంధనలు</u>**

- కమిటీ యొక్క రిఫరెన్స్ నిబంధనలు ఈ విధంగా ఉంటాయి:
  - గ్రౌండ్ లెవెల్ లో అమలును చూడటము/పర్యవేక్షించడము
  - జిల్లా/బ్లాక్ స్థాయిలో పథకము యొక్క అమలులో నిమగ్నము అయిన శిక్షణా కేంద్రాలు/భాగస్వాములచే లేవనెత్తబడిన సమస్యలు/ఎదుర్కొన్న సమస్యలపై అనుసరణ చర్యలను సిఫారసు చేయడము
  - జిల్లా/బ్లాక్ లో ప్రాజెక్ట్ యొక్క అమలుకు సంబంధించిన మరేదైనా సమస్య
- జిల్లా స్థాయి కమిటీ కనీసము నెలకు ఒకసారి అయినా సమావేశము కావాలి.